# సమసమాజ స్థాపనే అంబేద్కర్ లక్ష్యం

## ఘనంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నేతలు



పరిగి: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధ వారం పరిగిలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పిం చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో కౌన్సిలర్లు వెంకటేశ్, నాగేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు బషీర్, తాహెర్‌అలీ, సమ్మి పటేల్ తదితరులు ఉన్నారు.

**తాండూరు**: నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండల కేంద్రాలతో పాటు పల్లెల్లోని అంబేద్కర్ విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి చేసిన కృషిని వివరించారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన చొరవ, కృషి ఫలితంగానే నేడు సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశాలు కలిగాయన్నారు. సమసమాజం కావాలని 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే విధానంలో సమాజంలో మార్పు కోసం అంబేద్కర్ పోరాడారని తెలిపారు.

**వికారాబాద్:** అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసు కోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజులా రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు జగదీశ్ నాయకులు మల్లేశ్, నర్సింహులు, దీపు, యాదగిరి, మహిపాల్, రామ్‌చందర్, పవన్, జంగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

**కొడంగల్:** పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు ప్రజలు స్వేచ్ఛాయుత వాతావణంలో జీవిస్తున్నట్లు తెలిపారు. కుల నిర్మూలన కోసం ఆయన అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్ధామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు సోమశేఖర్‌తో పాటు దస్తప్ప, చంద్రయ్య, బాలు జగన్, అశోక్, వెంకటయ్య, కేశవులు, ప్రకాష్, శ్రీనివాస్. రాజు, రాములు చిన్నయ్య, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ :** రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి,అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత బాబా సాహెబ్ అంబేద్కర్ అని పలు దళిత సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. బుధవారం మండల కేంద్రంతోపాటు తట్టేపల్లి తదితర గ్రామాల్లో అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.

**కులకచర్ల:** మండల కేంద్రంలో అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యంగం ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్‌నాయక్, కనకం మొగులయ్య, వినోద్, రాంలాల్ పాల్గొన్నారు. అలాగే చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్ , గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్, చౌడాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు బంద్యయ్య, పూలే అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, వివిధ పార్టీల నాయకులు రాములు, రామకృష్ణ, వినయ్, హన్మంతు, యాదయ్య, సలీం, పులిరాములు, టీచర్ రాజు, శ్రీను, యాదయ్య, నర్సింహు లు పాల్గొన్నారు. మల్కాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మల్కాపూర్ ఎంపీటీసీ మురళీధర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, శ్రీరామ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గజ్జి రాజన్న, మండల ఎస్టీ సెల్‌నాయకులు గోపాల్‌నాయక్, రాజేందర్‌రెడ్డి, మద్దూర్ చంద్రమౌళి, గోవర్ధన్, కావలి అచ్చయ్య, కూచూరు అంజయ్య, శ్రీనివాసులు. మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, అనంతయ్య, వీరేశం, వెంకట్‌రాములు, రాఘవేందర్, కోస్గి వెంకటయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



మర్పల్లి మండల కేంద్రంలో..

**నవాబుపేట:** తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి తహసీల్దార్ జయరాం తన సిబ్బందితో పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ రాంరెడ్డి, సర్పంచ్ రత్నం, దళిత నేతలు శివరాజ్, జానయ్య, బీఆర్ఎస్ నేతలు న్యాలం ప్రకాశం, ఎస్ఐ భరత్ భూషణ్ పాల్గొన్నారు.

**దోమ:** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి రాఘవపూరం రాములు, గ్రామ ఉపసర్పంచ్ రఫీక్‌పాషా, గ్రామ నాయకులు వెంకటయ్య, షేర్‌ఖాన్, షఫీ, పవన్‌యాదవ్, జంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**పూడూరు:** అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మల్లేశం, అంబేద్కర్ మండల యువజన సంఘాల నాయకులు వెంకటయ్య, రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పూడూరు, అంగడి చిట్టంపల్లి, చన్గోముల్, కుత్బులాపూర్, కండ్లపల్లి, కంకల్, పెద్ద ఉమ్మెంతాల్, చింతల్‌పల్లి, మంచన్‌పల్లి, మటుగూడ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు మాట్లాడుతూ మూలవాసులను సాంస్కృతిక విప్లవం దిశగా నడిపించడానికి ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి,రాజేందర్, వెంకట య్య, మాజీ సర్పంచ్ షకీల్, రవి, నర్సింహులు, చెన్నయ్యగౌడ్, శేఖర్, ప్రవీణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి అనంతరామలు తదితరులు ఉన్నారు.

**యాలాల:** అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. భారత రాజ్యాంగ శిల్పి, సంఘు సంస్కర్త, మహా మేధావి అని కొనియాడారు. ఇటువంటి మహా మనిషి మన దేశంలో పుట్టడం భారత జాతికి గర్వకారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను పాటించి భారతావని ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ధారూరు:** మండల పరిధిలోని అంతారం, నాగారం గ్రామాలతోపాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి హన్మంత్‌రెడ్డి, అంతారం సర్పంచ్ నర్సిరెడ్డి,నాయకులు నరేందర్‌రెడ్డి, నారాయణ, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**మర్పల్లి:** మర్పల్లి మండల కేంద్రంతో పాటు పట్లూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘసభ్యులు, నాయకులు పాల్గొన్నారు



తాండూరు పట్టణంలో..



కొడంగల్ పట్టణంలో..



వికారాబాద్, డిసెంబర్ 6: వికారాబాద్ పట్టణంలోని చిగుళ్లపల్లి అపార్ట్మెంట్స్‌లో గురువారం గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, భజన సంకీర్తన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజులా రమేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూడైస్‌పై హెచ్‌ఎంలకు శిక్షణ

బొంరాస్‌పేట, డిసెంబర్ 6 : 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి యూడైస్ ప్లస్‌పై మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎంలకు బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో యూడైస్ ప్లస్‌లో ఉన్న వివరాలను ఆన్‌లైన్ ఎలా పూర్తి చేయాలో డీఈవో కార్యాలయం ఏఎస్‌వో రాంకిషోర్, ఎంఈవో రాంరెడ్డి, ఎంఆర్‌సీ కోఆర్డినేటర్ మహ్మద్ గౌస్ హెచ్‌ఎంలకు వివరించారు. వివరాలను త్వరగా పూర్తిచేసి అందజేయాలని ఎంఈవో రాంరెడ్డి కోరారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరును నిర్వహించాలని, విద్యార్థులకు అల్పాహారం, రాగిజావతో పాటు మధ్యాహ్న భోజనం తప్పకుండా అందజేయాలని ఎంఈవో రాంరెడ్డి కోరారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మెథడిస్టు జాతర

ధారూరు, డిసెంబర్ 6: ధారూరు మెథడిస్టు జాతర కొనసాగుతున్నది. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు ఏసుక్రీస్తు శిలువ వద్ద కొవ్వొత్తులను వెలిగించి, ప్రార్థనలు చేశారు. జాతరలో హోటళ్లు, చిన్న పిల్లల ఆట వస్తువులు, బొమ్మలు, తదితర దుకాణాలను ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణం ఏసుక్రీస్తూ పాటలతో హోరెత్తింది. యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా ఆధికారులు ఏర్పాట్లు చేశారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ పైపు పంపుతున్నారు.

## ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

తాండూరు, డిసెంబర్ 6: పార్టీలకు అతీతంగా పాలన ఉంటుందని, ప్రతి గడపకూ ప్రభుత్వ పథకాలు అందిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్ మహరాజ్ పేర్కొన్నారు. బుధవారం తాండూరులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. తాండూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామ న్నారు. కాంగ్రెస్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాండూరుకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలనీ నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జనార్దన్ రెడ్డి, రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, భీమప్ప, బస్వరాజ్, నగెశ్, మల్లికార్జున్, రాకేశ్ తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా చూడాలి

కులకచర్ల, డిసెంబర్ 6 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరుగకుండా చూడాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్రకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కులకచర్ల గ్రామ సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాంలాల్, సీనియర్‌నాయకులు కనకం మొగు లయ్య, జోగు వెంకటయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, రాము, గుండా బాలకిష్టయ్య, భాస్కర్, పులింగ చిన్నవెంకటేశ్ పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న అనంతపద్మనాభస్వామి పెద్ద జాతర

వికారాబాద్, డిసెంబర్ 6 : అనంతపద్మనాభస్వామి కార్తీక మాస పెద్ద జాతర ఉత్సవాలు గురువారంతో ముగియనున్నాయని ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 22న ప్రారంభమైన ఈ ఉత్సవాలు డిసెంబర్ 7న చక్రతీర్థంతో ముగియను న్నాయన్నారు. స్వామివారి చక్రతీర్థం గురువారం ఉదయం 11 గంటలకు ఆలయ పుష్కరిణిలో ఉంటుందని తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు 12 చిన్న కోడెద్దుల వేలం పాట ఆలయ ప్రాంగణంలో జరుగుతుందన్నారు.



ధారూరు, డిసెంబర్ 6: మండల పరిధిలోని నాగారం, గురుదోట్ల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో నర్సింహులు, ఏఈవోలు హరిప్రసాద్, సంతోష్‌కుమార్, నాయకులు వెంకటయ్య, బాబయ్య, అనంతయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.